

2లో.

పాఠశాలల వేళలను మారుస్తూ తెలంగాణ విద్యాశాఖ ఉత్తర్వులు

RNI NO :Title-Code :-TELTEL02102

జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజాపక్షం...

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.
ఎడిటర్ : బిర్రు కరుణాకర్
Cell: 9701249103

సంపుటి - 1 సంచిక - 196 ఆదివారం 21 జులై 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# 25న కేబినెట్ భేటీ



**అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న తెలంగాణ ప్రభుత్వం**

**25న ఉదయం అసెంబ్లీ కమిటీ హాలులో కేబినెట్ భేటీ**

**వాస్తవిక అంచనాలతో బడ్జెట్‌ను రూపొందించాలని**

**ఆర్థిక శాఖకు ప్రభుత్వం సూచన**

**వంద శాతం వ్యయం లక్ష్యాన్ని సాధించేలా**

**బడ్జెట్ రూపకల్పన చేయాలన్న ప్రభుత్వం**

**హైదరాబాద్:జులై 20,(జర్నలిస్ట్ వార్త):**తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 25న 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. 25న ఉదయం 9 గంటలకు అసెంబ్లీ కమిటీ హాలులో రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై ప్రతిపాదనలపై చర్చించి బడ్జెట్‌కు ఆమోదం తెలపనుంది. బడ్జెట్‌ను వాస్తవిక అంచనాలతో రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆర్థిక శాఖకు సూచించింది. ఆదాయ, వ్యయాలపై భారీ అంచనాలతో కాకుండా ఎంతమేరకు ఆదాయం వస్తుందనేది పక్కాగా లెక్కలు వేసి అంతమేరకు కేటాయింపులతో రూపొందించాలని ప్రభుత్వం నిర్దేశించింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఒక్కసారి కూడా బడ్జెట్ అంచనాల ప్రకారం వంద శాతం వ్యయం చేయలేదని, ఈ ఏడాది ఆ లక్ష్యాన్ని సాధించేలా రూపకల్పన చేయాలని సూచించింది.గత పదేళ్లలో 2019-20లో మాత్రమే బడ్జెట్ అంచనాల్లో 97.5 శాతం వ్యయమైనట్లు శ్వేతపత్రంలో రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఈ ఏడాది రాష్ట్ర ఆదాయ, రుణాల సేకరణ పెరుగుతున్నందున బడ్జెట్ రూ.2.50 లక్షల కోట్ల వరకు చేరే అవకాశం కనిపిస్తోంది. ఈ నెల 23న కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెడుతోంది.

# 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం'

**సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన వారి కోసం కొత్త పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి**

- 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకాన్ని ప్రారంభించిన సీఎం
- సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన అభ్యర్థులకు ఆర్థిక సాయం కోసం పథకం
- సింగరేణి సంస్థ ద్వారా ఆర్థిక సాయం

**హైదరాబాద్:జులై 20,(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకాన్ని ప్రారంభించారు. సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులకు ఆర్థిక సాయం అందించేందుకు ఈ కొత్త పథకాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చారు. సింగరేణి సంస్థ ద్వారా ఆర్థిక సాయాన్ని అందించనున్నారు.ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సింగరేణి సీఎండీ బలరాం పాల్గొన్నారు.అంతకుముందు, సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులతో ముఖ్యమంత్రి ముఖాముఖి నిర్వహించారు. డీఎస్సీ పరీక్షలు ముగియగానే గ్రూప్





2, 3 పరీక్షలు నిర్వహిస్తే తమకు ప్రిపేర్ కావడానికి సమయం లేకుండా ఉంటుందని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారని, దీంతో డిసెంబర్ నెలకు వాయిదా వేసినట్లు చెప్పారు. తెలంగాణ యువత ఆశలను నెరవేర్చుతున్నామని చెప్పడానికే తాను, తన మంత్రులు.. కలిసి మీతో సమావేశమయ్యామన్నారు. సింగరేణి సంస్థ సహకారంతో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగ నియామకాల కోసమే రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. విద్యార్థుల త్యాగాలతో రాష్ట్రం ఏర్పడిందన్నారు. 90 రోజుల్లో 30 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు చెప్పారు.
నిరుద్యోగుల బాధలు తమకు తెలుసునని... ఏళ్ల తరబడి వారు ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రిపేర్ అవుతున్నారన్నారు. అందుకే తాము అధికారంలోకి రాగానే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చినట్లు చెప్పారు. టీజీపీఎస్‌ను పునర్వ్యవస్థీకరించినట్లు చెప్పారు. పరీక్షలు మాటిమాటికి వాయిదా వేయడం సరికాదన్నారు.

# అప్రజాస్వామిక పాలన

**బిఆర్ఎస్ ఎంఎల్ఎలను చేర్చుకోవడంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశాం: కెటిఆర్**

**విద్యార్థులపై అప్రజాస్వామికంగా దాడులు చేసి, కేసులు పెట్టారని ఆగ్రహం**

**ఉద్యమం సమయంలో ఉన్నటువంటి పరిస్థితులు ఉన్నాయని విమర్శ**

**జాబ్ క్యాలెండర్ ఎప్పుడు ఇస్తారో చెప్పాలని నిలదీత**



## యూపీఎస్సీ చైర్మన్ మనోజ్ సోనీ రాజీనామా



**వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసినట్లు అధికార వర్గాల వెల్లడి**

**పూజా ఖేడ్కర్ వివాదానికి, సోనీ రాజీనామాకు సంబంధం లేదంటున్న అధికారులు**

**ఐదేళ్లు పదవీ కాలం ఉండగానే రాజీనామా**

# జాబ్ క్యాలెండర్ విషయమే మరిచిపోయారు



## : కిషన్ రెడ్డి

**నిరుద్యోగ భృతి ఇస్తామని కాంగ్రెస్ మోసం**

**వంద రోజుల్లో హామీలను ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలని నిలదీత**

**రాష్ట్రంలో జెండా మాత్రమే మారిందన్న కేంద్రమంత్రి**

**హైదరాబాద్:జులై 20,(జర్నలిస్ట్ వార్త):** రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ విషయమే మరిచిపోయారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ మహాధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఇచ్చిన హామీలను విస్మరించారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రజావ్యతిరేకతను కూడగట్టుకుంటోందన్నారు. ఆ పార్టీకి ప్రజలందరూ స్వస్తి చెబుతారన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎవరికి దొరికినంత వారు దోచుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో చాలా అవినీతి జరుగుతోందన్నారు

మిగతా 2లో.

# హైదరాబాద్ అభివృద్ధిలో భాగస్వాములు అవ్వండి

2లో.

**కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ మహాసభలో రేవంత్ రెడ్డి**



# మద్యం దారుల ఇష్టారాజ్యం

4లో.

## అధికారులంతా సహచరులే..?



# రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ విషయమే మరిచిపోయారు: కిషన్ రెడ్డి

(మొదటి పేజి తరువాయి)

. ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలన్నారు. గతంలో ప్రజల తీర్పును కాలరాసి కేసీఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటే ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పని చేస్తోందన్నారు.ప్రజావాణి వినిపించడంలో బీజేపీ కృషి చేస్తుందన్నారు. గ్రూప్ 1 మెయిన్స్‌కు 1:50 కాకుండా 1:100 నిష్పత్తిలో ఎంపిక చేయాలన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గ్రూప్ 2లో 783 పోస్టులను 2000కు పెంచాలన్నారు. 1365 గ్రూప్ 3 పోస్టులను 3 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. నిరుద్యోగులకు రూ.4 వేల భృతి ఇవ్వాలన్నారు.

# యూపీఎస్సీ చైర్మన్ మనోజ్ సోనీ రాజీనామా

**హైదరాబాద్:జులై 20,(జర్నలిస్ట్ వార్త):**
యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మనోజ్ సోనీ తన పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారిణి పూజా ఖేడ్కర్ వివాదం వేళ ఆయన రాజీనామా ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే ఆమె వివాదానికి, మనోజ్ సోనీ రాజీనామాకు ఎలాంటి సంబంధం లేదని అధికార వర్గాలు వెల్లడించాయి.మనోజ్ సోనీ గత ఏడాది ఏప్రిల్ నెలలో బాధ్యతలు చేపట్టారు. ఇంకా అయిదేళ్ల పదవీ కాలం ఉండగానే అనూహ్యంగా రాజీనామా చేశారు. దాదాపు పదిహేను రోజుల క్రితమే ఆయన తన రాజీనామా లేఖను రాష్ట్రపతికి సమర్పించినట్లుగా అధికార వర్గాలు వెల్లడించాయి. అయితే దీనిని ఇంకా ఆమోదించలేదు. 2017లో యూపీఎస్సీ కమిషన్‌లో సభ్యుడిగా చేరిన ఆయన గత ఏడాది చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు.
ఆయన పదవీకాలం 2029 మే 15 వరకు ఉంది. చైర్మన్ పదవిని చేపట్టేందుకు ఆయన ముందు నుంచీ సుముఖంగా లేరని, తనను ఈ బాధ్యతల నుంచి రిలీవ్ చేయాలని గతంలోనే ఓసారి అభ్యర్థించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలని ఆయన కోరుకుంటున్నట్లుగా చెబుతున్నారు. యూపీఎస్సీ చైర్మన్ కంటే ముందు ఆయన గుజరాత్‌లోని బాబా సాహెబ్ అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీకి రెండుసార్లు వీసీగా సేవలు అందించారు.


# అప్రజాస్వామిక పాలన

## బిఆర్ఎస్ ఎంఎల్ఎలను చేర్చుకోవడంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశాం: కెటిఆర్

**హైదరాబాద్:జులై 20,(జర్నలిస్ట్ వార్త):**
నిరుద్యోగులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష కట్టిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎంఎల్ఎ కెటిఆర్ విమర్శలు గుప్పించారు. కెటిఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎంఎల్ఎలు గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ను కలిశారు. పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగుల అంశంపై గవర్నర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. అప్రజాస్వామికంగా విద్యార్థులపై దాడులు, కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలేదని గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ఉద్యమ సమయంలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు ఉన్నాయని, గ్రంథాలయాల్లో చదువుతున్న విద్యార్థుల పట్ల దౌర్జన్యంగా వ్యవహరించారని, అక్రమంగా బిఆర్ఎస్ ఎంఎల్ఎలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారని కెటిఆర్ ధ్వజమెత్తారు. ఎంఎల్ఎలను చేర్చుకోవడంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామని, ఫిరాయింపుపై న్యాయ ప్రక్రియ నడుస్తుందని గవర్నర్‌కు తెలిపామన్నారు. వెంటనే గవర్నర్ స్పందించి, ఫిరాయింపులపై రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని చెప్పారన్నారు. మేడిగడ్డ కొట్టుకుపోయిందని, కాళేశ్వరంలో లక్ష కోట్లు గంగపాలు అయ్యిందంటూ చిల్లర ప్రచారం చేసిన కాంగ్రెస్ ఇప్పుడు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. అక్కడ జరిగిన చిన్న విషయంపై తప్పుడు ప్రచారం చేశారని దుయ్యబట్టారు. కొన్ని రోజుల్లోనే రిపేర్లు పూర్తి చేశారని, ఇప్పుడు వరదలాగ నీళ్లు వస్తున్న మేడిగడ్డ తట్టుకోవటమంటే అదే కాళేశ్వరం గొప్పతనమని ప్రశంసించారు. త్వరలోనే మేడిగడ్డను సందర్శిస్తామని ప్రజలకు వాస్తవాలను వివరిస్తామని కెటిఆర్ స్పష్టం చేశారు. పరీక్షలు వాయిదా వేస్తే కోచింగ్ సెంటర్లకు వందల కోట్లు లాభం వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారని, ఇప్పుడు నాలుగు నెలలు వాయిదా వేశారని, ఇప్పుడు నాలుగు వందల కోట్లు లాభాలు వస్తున్నాయా? అని ప్రశ్నించడంతో పాటు అందులో సిఎం వాటా ఎంత? అని అడిగారు.

# భద్రాచలం వద్ద 30 అడుగులు దాటిన గోదావరి నీటిమట్టం

## 43 అడుగులకు చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ



**:జులై 20,(జర్నలిస్ట్ వార్త):**
రెండు రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం ఇది 30.5 అడుగులకు చేరుకుంది. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువన ఛత్తీస్‌గఢ్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు తాలిపేరు ప్రాజెక్టు జలాశయానికి వరద పోటెత్తింది. శనివారం ఉదయం ప్రాజెక్టు 20 గేట్లను ఎత్తి 66 వేల 900 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేశారు. 43 అడుగులకు చేరితే మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేస్తారు.గద్వాల జిల్లా జూరాల ప్రాజెక్టుకు వరద నీరు పెరుగుతోంది. అధికారులు 5 గేట్లను ఎత్తారు. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 70 వేలు, ఔట్ ఫ్లో 32,267 క్యూసెక్కులుగా ఉంది. నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాం సాగర్ ప్రాజెక్టులోకి 18,275 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1091 అడుగులు కాగా, 1066 అడుగులకు చేరుకుంది. భారీ వర్షాలతో తెలంగాణలోని చెరువులు నిండుకుండలా కనిపిస్తున్నాయి.

# నకిలీ నోట్ల ముఠా గుట్టు రట్టు..!

# నలుగురు అరెస్ట్

**రూ. 7లక్షల 95 వేల ఫేక్ కరెన్సీ స్వాదీనం వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి**



**వికారాబాద్ జులై 20,(జర్నలిస్ట్ వార్త):**
వికారాబాద్, జిల్లాలో కలకలం సృష్టించిన నకిలీ నోట్ల మిస్టరిని జిల్లా పోలీసులు చేధించారు. జిల్లాలోని తాండూరులో గత కొన్ని రోజులుగా నకిలీ నోట్ల చెలామణిపై పుకార్లు జోరందుకున్నాయి. దీంతో ప్రత్యేక నిఘా ఉంచిన పోలీసులు బండల వ్యాపారిని అదుపులోకి తీసుకోవడంతో ముఠా డొంక మొత్తం కదిలింది. నలుగురు నిందితులను అదపులోకి తీసుకుని ముఠా సభ్యుల నుంచి రూ. 7లక్షల 95వేల నగదు, కంప్యూటర్, ప్రింటర్, పేపర్లు, రిబ్బన్, 5 మోబైల్ ఫోన్లను స్వాదీనం చేసుకున్నారు. శనివారం వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి కేసు వివరాలను వెల్లడించారు.తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలం ఇందర్ చెడ్ గ్రామానికి చెందిన మండిగి చంద్రయ్య అలిలాస్ చంద్రప్ప తాండూరు పట్టణం అయ్యప్ప నగర్‌లో నివాసం ఉంటున్నారు. బండల వ్యాపారం చేసే చంద్రప్ప ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లా సుంకరిపేటకు చెందిన బ్యాంక్ ఆఫ్ బరోడా మాజీ మేనేజర్ ఇచ్ఛాపురం జగదీష్, కోనసీమ జిల్లా రాంచంద్రపురం మండలం నరసారావుపేటకు చెందిన బడుగంటి వీర వెంకట రమణ అలియాస్ వెంకీ, తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి మండలంకు చెందిన ప్రగల్లపాటి శివకుమార్‌లతో కలిసి నకిలీ నోట్ల తయారి ముఠాగా ఏర్పడ్డారు.మేడ్చల్ జిల్లా మల్కాజ్ గిరి జిల్లా దుండిగల్ పోలీస్టేషన్ పరిధి మల్లంపేటలోని ఎస్ఆర్ఎస్ వృషభాద్రి అపార్ట్ మెంట్ లో కంప్యూటర్ మానిటర్, సీపీయూ, కలర్ ప్రింటర్, రిబ్బన్ తదితర వస్తువులతో నకిలీ నోట్లను తయారు చేసి చెలామణి చేయిస్తున్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలో చంద్రయ్యను స్థానిక పోలీసులు అనుమానంతో అదుపులోకి తీసుకోగా గుట్టు రట్టయ్యింది. చంద్రయ్యతో పాటు అపార్ట్‌మెంట్‌లో రూ. 7లక్షల 95వేల ఫేక్ కరెన్సీ, కంప్యూటర్, సామాగ్రి, 5 సెల్ ఫోన్లను స్వాదీనం చేసుకున్నారు.

# హైదరాబాద్ అభివృద్ధిలో భాగస్వాములు అవ్వండి

## కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ మహాసభలో రేవంత్ రెడ్డి




**హైదరాబాద్:జులై 20,(జర్నలిస్ట్ వార్త):**
రాజకీయాలు, లీడర్‌షిప్‌లో ఎన్టీఆర్ ఒక బ్రాండ్ అని... తాను ఈ స్థాయిలో ఉన్నానంటే ఆయన కూడా ఒక కారణమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ మహాసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్ తెచ్చిన సంకీర్ణ రాజకీయాలే ఈనాడు దేశాన్ని ఏలుతున్నాయన్నారు.
ఈ దేశంలో ఇందిరా గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీకి ఎదురే లేదు అనుకున్న సమయంలో ఎన్టీఆర్ సంకీర్ణ రాజకీయాలను తీసుకువచ్చారన్నారు. ఈ రోజు దేశాన్ని ఏలుతున్న వారికి అవకాశం ఇచ్చింది నాడు ఎన్టీఆర్ తెచ్చిన సంకీర్ణ రాజకీయాల వల్లనే అన్నారు. నాడు టీడీపీ, జనతా పార్టీ సంకీర్ణం ఏర్పడిందన్నారు. ఆ రోజు జనతా పార్టీ గెలిచింది రెండే సీట్లు అని, ఒకటి గుజరాత్‌లో అయితే రెండోది ఎన్టీఆర్ మద్దతుతో హన్మకొండ అన్నారు. ఎన్టీఆర్ సంకీర్ణ రాజకీయాల ఆలోచనతోనే ఇప్పుడు అధికారంలో ఉన్నారని బీజేపీని ఉద్దేశించి అన్నారు. కమ్మవారితో తనకు ఉన్న సన్నిహిత సంబంధాల గురించి తాను పెద్దగా చెప్పాల్సిన పని లేదన్నారు. యరపతినేని మాటలు వింటే కమ్మవారు తనను ఎంతగా అభిమానిస్తారో తెలిసిపోతుందన్నారు. తాను ఎన్టీఆర్ లైబ్రరీలో చదువుకున్నానని... తాను ఉన్నతస్థానానికి రావడానికి అది ఎంతో ఉపయోగపడిందని గుర్తు చేసుకున్నారు. అనర్గళంగా మాట్లాడటం ఎన్టీఆర్ నుంచే నేర్చుకున్నట్లు చెప్పారు. ఈ మాట అందరి ముందు చెప్పడానికి కూడా తాను సంకోచించడం లేదన్నారు. మనకు అవకాశం ఇచ్చిన వారిని... అవకాశం వచ్చిన నేపథ్యాన్ని తక్కువ చేసి మాట్లాడకూడదని సీఎం అన్నారు.
ఎన్టీఆర్ కంటే ముందు 52 మంది కమ్మవారు ఎమ్మెల్యేలుగా ఉండేవారని చెబుతున్నారని, కానీ ఎన్టీఆర్ వచ్చాక ఆయన ఒక బ్రాండ్ అయ్యారని తెలిపారు. ఆయన ఇచ్చిన అవకాశాలతో ఏపీ, తెలంగాణలలో ఎంతోమంది రాజకీయ నాయకులుగా ఎదిగారని, ఇప్పుడు అన్ని పార్టీలలోనూ ఆయన అవకాశం ఇచ్చిన వారు ఉన్నారని తెలిపారు. ఈరోజు ఎన్టీఆర్‌ను విమర్శించేవారు... ప్రశంసించేవారు... అందరికీ ఆయనే అవకాశం ఇచ్చారన్నారు.
ఎన్టీఆర్‌తో పాటు ఎన్జీరంగా, వెంకయ్యనాయుడు, ఈరోజు చంద్రబాబు గురించి తాను ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదన్నారు. కమ్మ అంటే అమ్మలాంటి వాళ్లని ప్రశంసించారు. మట్టిని నమ్ముకొని పని చేసి పదిమందికి సాయం చేసే కులం కమ్మకులం అన్నారు. ఎక్కడైతే సారవంతమైన నేల ఉంటుందో... సమృద్ధిగా నీరు ఉంటుందో అక్కడ కమ్మవారు ఉంటారని చెప్పవచ్చునన్నారు. కమ్మవారు మట్టి నుంచి బంగారం తీయగలిగే శక్తి కలిగి ఉన్నారన్నారు. కమ్మలు వాళ్ల తాతలు... ముత్తాతల వలె పదిమందికి సాయం చేయాలని ఆయన సూచించారు. ఉన్న ఊరును, భూమిని మరిచిపోవద్దని సూచించారు. సహాయం చేయడం మీ డీఎన్ఏ అని, అది మీ సహజ లక్షణమని, దానిని మరిచిపోవద్దని సూచించారు. కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, ఏపీతో అంతటా కమ్మవారు విస్తరించారన్నారు.అమరావతి నుంచి సిలికాన్ వ్యాలీ వరకు కమ్మవారి కృషిని ఎవరూ కాదనలేరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎవరి పైనా వివక్ష ఉండదని హామీ ఇచ్చారు. హైదరాబాద్ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చే ప్రక్రియలో మీరూ భాగస్వాములు కావాలన్నారు.

# పాఠశాలల వేళలను మారుస్తూ తెలంగాణ విద్యాశాఖ ఉత్తర్వులు

**హైదరాబాద్:జులై 20,(జర్నలిస్ట్ వార్త):**
పాఠశాలల వేళలను మారుస్తూ తెలంగాణ విద్యాశాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రాథమిక పాఠశాలల సమయానికి అనుగుణంగా ఉన్నత పాఠశాలల్లో సమయాలను మార్పు చేసింది. ఉన్నత పాఠశాల సమయాన్ని ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు మారుస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పటి వరకు 9.30 గంటల నుంచి సాయంత్రం 4.45 వరకు పనివేళలు ఉండేవి. ఇప్పుడు ఉదయం అరగంట సమయాన్ని ముందుకు జరిపి, సాయంత్రం కూడా ముందుకు జరిపింది. అయితే, హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే అమలులో ఉన్న పని వేళలు కొనసాగుతాయని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇక్కడ పాఠశాలలు ఉదయం 8.45 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగనున్నాయి.









# ప్రభుత్వ పాఠశాలలో మాదిరి ఎన్నికల నిర్వహణ








వర్ధన్నపేట, జులై 20,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం ఇల్లంద ఇల్లంద గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మాదిరి ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్తిగా విద్యార్థులు మాత్రమే పాల్గొని విజయవంతం చేశారు. పాఠశాలలో నిర్వహించిన మాదిరి ఎన్నికలలో పాఠశాల నుండి 7 విద్యార్థులు పోటీలో నిలిచారు. 10 వ తరగతి విద్యార్థి మునుకుంట సాత్విక్ అత్యధిక మెజారిటితో గెలుపొందారు. ఎన్నికల ఫలితాల అనంతరం మాదిరి ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థి మాట్లాడుతూ ప్రజానీకమంలో ఓటుహక్కు అత్యంత విలువైంది అన్నారు. మాదిరి ఎన్నికల నిర్వహణ ద్వారా ఎన్నికల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యచరణ చేపట్టిన ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులకు, కార్యక్రమ విజయవంతంకి కృషిచేసిన తోటి విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెగ్యులర్ గా విద్యార్థులు పాఠశాలకు హాజరు కావాలి

## - తల్లిదండ్రులే కృషి చేయాలి: అధికారి ఫ్లోరెన్స్

వరంగల్, జులై 20,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ అధ్యక్షతన శనివారం పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా బాలిక విద్యాభివృద్ధి అధికారి కొల్లూరి ఫ్లోరెన్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంపొందించడం, పాఠశాల అభివృద్ధి, మధ్యాహ్నం భోజనం అమలు, పాఠశాల అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు. సమావేశాన్ని ఉద్దేశించి ఫ్లోరెన్స్ మాట్లాడుతూ పిల్లలు పాఠశాలకు రెగ్యులర్ గా హాజరయ్యేలా చూడాలన్నారు. పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లితండ్రుల సమావేశం ప్రతీనెల 3వ, శనివారం జరుగుతుందని తెలిపారు. తల్లితండ్రులు అందరూ హాజరై పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా విద్యాపరమైన పురోగతి, అభ్యాస ఫలితాల సాధన, పాఠశాల సౌకర్యాల మెరుగుదల, మధ్యాహ్న భోజనం మొదలైన వాటిపై చర్చించుకుని, పాఠశాల అభివృద్ధిలో



భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధనకు ఇప్పటి నుంచే విద్యార్థులు ప్రయత్నించాలన్నారు. రెగ్యులర్ గా పాఠశాలకు హాజరుకావాలని సూచించారు. నైతిక విలువలను అలవర్చుకొని ఉత్తమ విద్యార్థులుగా గుర్తింపు తెచ్చుకోవాలన్నారు.

ఈ సమావేశంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు చింతకింది సుజాత పాల్గొని మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ శాయశక్తుల కృషి చేస్తామన్నారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల సౌకర్యం కోసం మూత్రశాలలు, మంచినీటి వసతి, మధ్యాహ్న భోజనం కొరకు నీటి ట్యాంక్, 10 నల్లాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా మధ్యలో నిలిచిపోయిన పనులకు నిధులను వెంటనే కేటాయించాలన్నారు. డైనింగ్ హాల్, ప్రహరీ గోడ, పాఠశాలకు రంగులు వేయుటకు వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా హెచ్ఎం జయ మాట్లాడుతు ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి, జాతీయ స్థాయి వరకు పలు రకాల పోటీలలో ప్రతిభ చూపుతున్నారని తెలిపారు. విద్యార్థులను అన్ని రకాల పాఠ్య, సహ పాఠ్య కార్యక్రమాలలో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో నూతనంగా 30 మంది విద్యార్థులు నమోదు అయ్యారని తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, ఉదయ్ కుమార్, మొగిలి, సిహెచ్ మాధవి, జి.సుందర్, కె.మాధవి, రమాదేవి, వర్ధెల్లి సతీష్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పంట రుణాల చెక్కులు పంపిణీ

## - లబ్ధిదారులకు అందజేసిన మార్నేని



ఐనవోలు, జులై 20,(జర్నలిస్ట్ వార్త): ఐనవోలు మండలం నందనం గ్రామ డిసిసి బ్యాంక్ లో రుణమాఫీ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫిలో భాగంగా ఎఫ్.ఎస్.సి.ఎస్ నందనం సొసైటీ పరిదిలోని రైతులకు రుణమాఫీ ఐన మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 41 మంది రైతులకు 25 లక్షల 86 వేల రూపాయల విలువగల చెక్కులు కొత్త పంటలకు రుణాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్ రావు, సొసైటీ డైరెక్టర్లు బుచ్చి రెడ్డి, పద్మ, ఎలెంద్ర, కుమార్, సంపత్ రావు, బుచ్చి రెడ్డి, రైతులు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సందర్శించిన జడ్పీ సీఈవో



రాయపర్తి, జులై 20,(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలం గ్రామ పంచాయతినీ వరంగల్ జడ్పీ సీఈవో రామ్ రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజా పాలన సేవా కేంద్రాన్ని సందర్శించి, ప్రజా పాలన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 2 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల అదికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జి కిషన్, ఎంపీవో తుల రామ్మోహన్, పంచాయితీ కార్యదర్శి అశోక్, కరోబార్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ

## - వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ





వరంగల్, జులై 20,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ పరిధిలోని చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందస్తుగా స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో వున్న ఖాళీ స్థలాల్లో మొక్కల పెంపకం చేపట్టాలని పోలీస్ కమిషనర్ సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులు, దర్యాప్తులో వున్న కేసుల వివరాలపై ఆరా తీశారు. అనంతరం వివిధ కేసులతో పాటు ఫిర్యాదులకు సంబంధిత పోలీస్ రికార్డులను పరిశీలించారు. వారి వెంట నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్, సీఐ చంద్రమోహన్, ఎస్సై అరుణ్ ఉన్నారు.

# భూములు కోల్పోయిన నిర్వాసితులకు టౌన్ షిప్

- ఏర్పాట్లు వేగవంతం చేయాలని సమీక్ష సమావేశం
- డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధంచేసి సమర్పించాలి
- అధికారులను ఆదేశించిన వరంగల్ జిల్లా కలెక్టర్



**వరంగల్, జులై 20,(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి శనివారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ కు భూములు ఇచ్చిన నిర్వాసితులకు వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించిన విధంగా టౌన్ షిప్ ఏర్పాట్లు వేగవంతం చేయాలన్నారు. అందులో అవసరమైన మౌలిక సదుపాయాలైన పాఠశాల, కమ్యూనిటీ హాల్, ప్లే గ్రౌండ్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేసి, సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మ్యాప్ లను కూడా సిద్ధం చేసి సమర్పించాలని ఇరిగేషన్, టిజిఐఐసి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణవేణి, టిజిఐఐసీ జోనల్ మేనేజర్ అజ్మీర స్వామి, ఈఈ సునీత, జిల్లా ఆర్ అండ్ బి అధికారి జితేందర్ రెడ్డి, నటరాజ్, గీసుకొండ తహశీల్దార్ రియాజుద్దీన్, సంగెం తహశీల్దార్ రాజ్ కుమార్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట పట్టణ ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలి

## - వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ జోనా



వర్ధన్నపేట, జులై 20,(జర్నలిస్ట్ వార్త): ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల సంగతి పట్టణ ప్రజలకు తెలిసిందే. శనివారం వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఇ. జోనా వర్ధన్నపేట పట్టణ ప్రజలు అత్యవసరమైతేనే తప్ప బయటకు రావద్దని సూచించారు. వాతావరణ శాఖ వారి సమాచారం ప్రకారం రానున్న 5 రోజులు వర్షాలు అధికముగా ఉన్నందున పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో, నాళాలలో నీరు నిలిచినచో, శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించినా, ఎలాంటి అత్యవసర సేవలకైనా పురపాలక కార్యాలయం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టణ పరిధిలోని ప్రజలకు సేవలందించేందుకు (2) టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 1. కాసర్ల అయిలయ్య (శానిటేషన్ ఇన్ స్పెక్టర్) సెల్ నెం: 7981904968. 2. గిర్ర శంకర్ (హరితహారం సెక్షన్) సెల్ నెం: 9573825978, 3. విలసారపు శ్రీకాంత్ (శానిటేషన్ సూపర్ వైజర్) సెల్ నెం: 9701681901. 4. భూక్య దేవేందర్ (వర్క్ ఇన్ స్పెక్టర్) సెల్ నం: 8008870338. 5. విలసారపు కుమారస్వామి (బిల్ కలెక్టర్) సెల్ నెం: 9392031476. 6. తుమ్మల విజమ్ కుమార్ (బిల్ కలెక్టర్) సెల్.నెం: 9063148490. 7.మల్లెపాక బాబు (ఎలక్ట్రీషన్) సెల్.నెం: 9912436457. 8.చందు అశోక్ (ఎలక్ట్రీషన్) సెల్.నెం: 9963992240. 9. చల్ల వెంకన్న (వాటర్ మెన్) సెల్ నెం. 9963223490. 10. అంగోతు నరేష్ (వాటర్ మెన్) సెల్ నెం.6303845935 పైన తెలిపిన వారంతా పట్టణ ప్రజలకు సేవలందించేందుకు అందుబాటులో ఉంటారని కమిషనర్ తెలిపారు.

# మద్యం దారుల ఇష్టారాజ్యం



## అధికారులంతా సహచరులే..?



**పర్వతగిరి, జులై 20,(జర్నలిస్ట్ వార్త):**

పర్వతగిరి మండలంలోని పలు వైన్ షాపు యజమానుల ఇష్టారాజ్యం సాగుతోంది. శనివారం గ్రామీణ ప్రాంతాల్లోని బెల్ట్ షాపులకు ఆటో ద్వారా వైన్స్ యాజమానులు పట్టపగలే మద్యం సప్లై చేస్తున్నారు. వైన్స్ షాపులు మండలంలోని 13 గ్రామాలను పంచుకుని మద్యం సప్లై చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కొక్క గ్రామానికి 30 చొప్పున బెల్టు షాపుల నిర్వహణ ఏర్పడింది. దీంతో మద్యం అందుబాటులోకి రావడంతో సమయం సందర్భం లేకుండా గ్రామీణ ప్రాంతాల ప్రజలు మద్యానికి అలవాటు పడ్డారు. ఇలా సమయం సందర్భం లేకుండా మద్యం సేవించి ఆర్థికంగా, శారీరకంగానూ ప్రజలు నష్టపోతున్నారనే వాదన వినిపిస్తోంది. అతి చిన్న వయసులో మద్యం సేవించి యువత ప్రాణాలు కోల్పోతున్నారని గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారికంగా ఏర్పాటుచేసిన వైన్స్ షాపులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటల సమయానికి ఓపెన్ చేసి, తిరిగి రాత్రి 10 సమయానికే మూసేస్తారు. అప్పటికి వారి వద్దకు వచ్చి మద్యం సేవించిన కస్టమర్ల సంఖ్య చాలలేదన్నట్టు, గ్రామీణ ప్రాంతాల బెల్ట్ షాపులకు తరలించిన మద్యం మరింత గిరాకీ ఇస్తుంది. వైన్స్ షాపులు రాత్రి 10 గంటలకు మూసిన తర్వాత గ్రామీణ ప్రాంతాలను బెల్ట్ షాపులకు గిరాకి ప్రారంభమవుతుంది. రాత్రి సమయం నుంచి తెల్లవారుజాము వరకు గ్రామీణ ప్రాంతాల ప్రజలు మద్యం కొనుగోలు చేస్తూ, సేవిస్తూనే ఉంటారు. ఇలా సమయం సందర్భం లేకుండా మద్యం సేవించడం పట్ల గ్రామీణ ప్రాంతాల్లో అసాంఘిక కార్యక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. మద్యం సేవించిన కొంతమంది మద్యం మత్తులో ప్రజల్ని ఇబ్బంది పెడుతున్నట్లు గ్రామీణ ప్రజలు ఆరోపణలు ఉన్నాయి. బెల్ట్ షాపుల చుట్టుప్రక్కల నివాసముంటున్న ఇళ్ల వద్ద మలవిసర్జన చేయడం, ప్రజలు నిద్రిస్తున్న సమయంలో పలు అల్లర్లకు పాల్పడడం, బస్టాండ్, ప్రభుత్వ పాఠశాలలు అనే తారతమ్యం లేకుండా విచ్చలవిడిగా అసంఘిక కార్యకలాపాలకు పాల్పడడం పై పలుమార్లు వార్తా కథనాలు ప్రచురితమైనాయి. అయినప్పటికీ సంబంధిత అధికారులలో ఎలాంటి కదలిక లేకపోవడం పట్ల పలు అనుమానాలకు దారి తీస్తుంది.

### ప్రభుత్వ నిబంధనలతో అధికారులకు పనిలేదా..?

ప్రభుత్వ నిబంధనల ప్రకారమే వైన్స్ షాపులు నిర్వహిస్తున్నారా..? సంబంధిత ఎక్సైజ్ అధికారులు ఎన్ని షాపుల నిర్వహణపై పర్యవేక్షించారు. ఆ పర్యవేక్షణలో ఎలాంటి సమస్యలు వెలికి తీసారన్న విషయంపై పలువురు విమర్శ చేస్తున్నారు. కేవలం మద్యం ఎక్కువ శాతం అమ్మకాలు చేస్తే, ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందన్న లక్ష్యంతోనే అధికారులు పనిచేస్తున్నారు తప్ప ప్రజల ప్రాణాలపై కొంచమైనా కనికరం లేకుండా విధులు నిర్వర్తిస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. మద్యం విక్రయాలను పెంచుతూ సొమ్ము చేసుకుంటున్న వారికి ఎక్సైజ్ అధికారులు అండగా పనిచేస్తున్నారని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. సమయం సందర్భం లేకుండా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ, ఎమ్మార్పీ ధరలకు మించి 20 నుంచి 30 రూపాయలు ఎక్కువ ధరలను ఆశిస్తూ వారు సొమ్ము చేసుకుంటున్నారు. అలాంటి వారిపై పలుమార్లు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఫలితం లేకపోయిందని ఫిర్యాదుదారులు వాపోతున్నారు. వర్ధన్నపేట ఎక్సైజ్ పరిధిలో ఎక్కడా లేని విధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు సైతం ప్రచారం ఉన్నాయి.

### ఎక్కడో తయారు చేస్తున్న సారాయి సమాచారం తెలుస్తోంది..?

వర్ధన్నపేట ఎక్సైజ్ పరిధిలో ఏదో మారుమూల ప్రాంతానికి చెందిన వ్యవసాయ ప్రాంతాలలో సారాయి తయారు చేస్తున్న సమాచారం ఎక్సైజ్ అధికారులకు ఎలా తెలుస్తోంది..? గ్రామీణ ప్రాంతాల ప్రజలు నిరంతరం బెల్టు షాపుల నిర్వహణ ఇబ్బందులు పడుతున్న సమాచారం మేరకు ఎందుకు పట్టింపు చేయడం లేదన్న విషయంపై గ్రామీణ ప్రాంతాల ప్రజలు సందిగ్ధంలో ఉన్నారు. మద్యం ప్రియుల కోసం ప్రభుత్వం అందుబాటులోకి వైన్స్ షాపులను తీసుకువచ్చింది. ఉదయం 10 గంటలనుంచి రాత్రి 10 గంటల వరకు ఆ షాపులలో మద్యం విక్రయాలు జరుగుతూనే ఉన్నాయి. అది చాలుదంటూ తెల్లవారుజాము వరకు మద్యం సేవించి, కుటుంబ పోషణకర్తలు అర్ధాంతరంగా అనారోగ్యం పాలవుతూ, మరి కొంతమంది ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఎదురవుతుంది. ఇలాంటి విషయమై నిరుపేద, మధ్య తరగతి కుటుంబాల పరిస్థితి గమనించి, బెల్టు షపుల నిర్వహణ గ్రామీణ ప్రాంతాల్లో లేకుండా చేయాలని బాధిత వర్గాలు ప్రాధే పడుతున్నాయి.

## 15వ, రోజుకు చేరుకున్న శాకంభరీ నవరాత్రి మహోత్సవాలు



వరంగల్, జులై 20,(జర్నలిస్ట్ వార్త): శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు శనివారం నాటికి 15వ, రోజుకు చేరుకున్నాయి. నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా భద్రకాళి అమ్మవారు జ్వాలామాలినీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భద్రకాళి ఆలయ కార్యనిర్వహణాధికారి, సహాయ కమిషనర్ శేషు భారతి, అర్చకులు భద్రకాళి శేషు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 5 గంటల సమయానికి నిత్యాహ్నికం పూర్తి చేసిన పిమ్మట తిథిమండల దేవతా యజనంలో భాగంగా కాళీ క్రమాన్ననుసరించి అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్చాశక్తిని, ముద్రా గాను షోడశీ క్రమాన్ననుసరించి జ్ఞానశక్తిని, జ్వాలామాలినీ గాను అలంకరించి పూజారాధనలు జరిపినట్లు తెలిపారు. ముదం లాతీతి ముద్రా, చతుర్దశి తిథికి అధిదేవతయైన అమ్మవారి యొక్క ఒక్క విభూతి భద్రకాళీ అమ్మవారి భక్తులకు సంతోషాన్ని ప్రసాదిస్తుంది. మనిషికి కోరిన కోర్కెలు నెరవేరినపుడు సంతోషం కలుగుతుంది. అంటే ఆ అమ్మవారు భద్రకాళీ అమ్మవారి యొక్క భక్తుల కోరిన కోర్కెలను నెరవేర్చి, అమితమైన సంతోషాన్ని కలిగిస్తుంది. కాబట్టి శాస్త్రములు అట్టి అమ్మవారిని ముద్రా అని కీర్తించాయి. ఈ రోజు శ్రీ లక్ష్మీవెంకటేశ్వర సేవా సమితి, మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి శేషుభారతి, ప్రధానార్చకులు భద్రకాళి శేషు, 3000 మంది సేవాసమితి సభ్యులతో వరంగల్ పోచమ్మమైదాన్ నుండి భద్రకాళీ దేవస్థాన వరకు భారీ ర్యాలిగా తరలివచ్చి, అమ్మవారికి కూరగాయలు సమర్పించారు. తేదీ 21-07-2024 ఆదివారం తెల్లవారుజామున 3 గంటల నుండి నిత్యాహ్నికం నిర్వర్తింపబడిన అనంతరం అమ్మవారికి పలువిధములైన శాకములతో శాకంభరీ అలంకారము ప్రారంభమగును. ఇట్టి అలంకారము ఉదయం 9 గంటల వరకు జరుగును. అలంకారము జరుపుచున్న సందర్భములో భక్తులు అమ్మవారిని దర్శించుకొనుట వీలుపడదు. అమ్మవారి అలంకారమునకు సుమారు 6 గంటల వ్యవధి పట్టును. అలంకారము జరుపబడిన పిమ్మట పూజానంతరం ఉదయం 9 గంటల నుండి సర్వదర్శనమునకు భక్తులు అనుమతించబడునని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం సర్వదర్శనముతో పాటు విశిష్ట దర్శనం, అతి శీఘ్రదర్శనం, ధర్మదర్శనం క్యూలైన్లు యథాపూర్వం ఏర్పాటు చేయడమైనది. 9 గంటల నుండి మాత్రమే భక్తులకు శ్రీ భద్రకాళీ అమ్మవారి శాకంభరీ విశ్వరూప దర్శనం ప్రారంభమై రాత్రి వరకు ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా భక్తుల రాకను పురస్కరించుకొని చేయవలసిన భద్రతా, తదితర ఏర్పాట్లు ప్రభుత్వ శాఖల నుండి జరుపబడ్డాయని వివరించారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



వర్ధన్నపేట, జులై 20,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో శనివారం ధోనికెల రమేష్ (38) మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న వర్ధన్నపేట పి.ఏ.సి.ఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా సంఘటన స్థలానికి చేరుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతదేహానికి పులమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం 4000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో వారి వెంట గౌడ సంఘం కుల పెద్దలు యాదగిరి, రాజేంద్రప్రసాద్, కారోబార్ బాబు, వెంకన్న, కుమారస్వామి, రమేష్, బచ్చయ్య, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడీ బాట



రాయపర్తి, జులై 20,(జర్నలిస్ట్ వార్త): మండలంలోని మొరిపిరాల, ఆర్ అండ్ ఆర్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రాలలో శనివారం అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సిడీపీఓ డేబోరా పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పౌష్టిక ఆహారం లభిస్తుందని, పౌష్టికాహారంతోనే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లు మాధవి లత, సత్యవతి, అంగన్వాడి టీచర్లు పద్మ, అరుణ, శశికళ తదితరులు పాల్గొన్నారు.

## లహరి పబ్లిక్ స్కూల్లో బోనాల సంబరాలు



రాయపర్తి, జులై 20,(జర్నలిస్ట్ వార్త): మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్ లో శనివారం ఆషాడం మాసం బోనాల సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు దుర్గ మాత, పోతురాజు వేషాలతో ఆకట్టుకున్నారు. సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ టీ. రవిచందర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. పాఠశాలలో సాంస్కృతిక పరమైన వాతావరణం కల్పించేందుకే బోనాల సంబరాలను నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి, ఉపాధ్యాయులు సబిత, అన్నపూర్ణ, రవళి, అనురాధ స్వర్ణ, స్రవంతి, జ్యోతి, భాగ్యలక్ష్మి, స్వాతి, జరినా, ఏమీనా, పూజా తదితరులు పాల్గొన్నారు.


## బాధిత కుటుంబానికి నిత్యావసర వస్తువులు పంపిణీ



రాయపర్తి, జులై 20,(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన ఓరుగంటి సారయ్య ఇటీవల అనారోగ్యం మృతి చెందారు. శనివారం బాధిత వారి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన ఎస్ ఆర్ ఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబానికి క్వింటా బియ్యం, నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు.

వారి వెంట బిల్లా వెంకట్ రెడ్డి, ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, చిర్ర దర్గయ్య, లింగాల శ్రీనివాస్, గాడిపెల్లి వెంకటయ్య, ఎన్ ఎస్ యు పి ఎస్ సి లీడర్ సుధాకర్, ఎస్టీసెల్ అధ్యక్షులు సురేంద్ర రాథోడ్ నాయక్, యాకయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాగచైతన్య తండేల్ వాయిదా ?



టాలీవుడ్ మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న తాజా ప్రాజెక్టుల్లో ఒకటి తండేల్ చందూమొండేటి దర్శకత్వంలో రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో %చీజ%23 ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న తండేల్‌లో అక్కినేని నాగచైతన్య హీరోగా నటిస్తున్నాడు. తండేల్‌లో సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. శ్రీకాకుళం అమ్మాయి సత్య పాత్ర పోషిస్తోంది. చైతూ అండ్ చందూమొండేటి టీం ఇప్పటికే లాంఛ్ చేసిన సత్య మేకింగ్ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. అయితే తండేల్ విడుదల వాయిదా పడే అవకాశాలున్నాయంటూ ఓ వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. దీనిక్కారణం డిసెంబర్ క్యూలైన్‌లో భారీ చిత్రాలుండటమేనన్న టాక్ వినిపిస్తోంది. అల్లు అర్జున్ నటిస్తోన్న పుష్ప ది రూల్, రాంచరణ్ గేమ్ ఛేంజర్, మంచు విష్ణు కన్నప్ప సినిమాలతోపాటు నితిన్ రాబిన్ హుడ్ కూడా డిసెంబర్‌లోనే రాబోతున్నాయి. ఇలా వరుస సినిమాలు లైన్‌లో ఉన్న నేపథ్యంలో తండేల్‌ను 2025 జనవరిలో లేదా ఫిబ్రవరిలో విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారని తెగ చర్చ నడుస్తోంది. మరి ఈ విషయంపై మేకర్స్ నుంచి ఏదైనా క్లారిటీ వస్తుందేమో చూడాలి. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న తండేల్ ఈ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు తెరకెక్కిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇప్పటికే మేకర్స్ తండేల్ నుంచి లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్‌లో చైతూ మత్స్యకారుడిగా మాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాడు.


### ఆ విషయంలో స్టార్ హీరోయిన్స్‌ను

# బీట్ చేసిన సాయి పల్లవి



సహజ నటి సాయి పల్లవి క్రేజ్ రోజు రోజుకు పెరిగిపోతుంది. ఈ ముద్దుగుమ్మ లు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. మలయాళ ఇండస్ట్రీ నుంచి వచ్చిన సాయి పల్లవి తన నటనతో మన తెలుగమ్మాయిగా మారిపోయింది.సహజ నటి సాయి పల్లవి క్రేజ్ రోజు రోజుకు పెరిగిపోతుంది. ఈ ముద్దుగుమ్మ లు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. మలయాళ ఇండస్ట్రీ నుంచి వచ్చిన సాయి పల్లవి తన నటనతో మన తెలుగమ్మాయిగా మారిపోయింది. వైవిధ్యమైన పాత్రలు చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. చాలా మంది హీరోయిన్స్ తమ గ్లామర్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంటే సాయి పల్లవి మాత్రం అలా కాకుండా పద్దతిగా నటిస్తూ అభిమానులను సొంతం చేసుకుంటుంది. ఎంపికలోనూ ఈ బ్యూటీ చాలాజాగ్రత్తలు తీసుకుంటుంది. కథ కథనంతో పాటు నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేస్తూ లేడీ పవర్ స్టార్ గా పేరు తెచ్చుకుంది. తాజాగా స్టార్ హీరోయిన్స్ కు కూడా సాధ్యంకాని రికార్డ్ ను సొంతం చేసుకుంది సాయి పల్లవి. 10 సార్లు ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ కు నామినేట్ అయిన సాయి పల్లవి 6 సార్లు ఉత్తమ నటి అవార్డును గెలుచుకుంది. స్టార్ హెహీరోయిన్స్ త్రిష 5, నయనతార 5 అవార్డులు మాత్రమే గెలుచుకున్నారు. ఈ ఇద్దరిని సాయి పల్లవి బీట్ చేసింది. ఫిదా మొదలుకొని చివరిగా వచ్చిన విరాటపర్వం వరకు సాయి పల్లవి అద్భుతమైన నటనను కనబరిచినిది. ప్రస్తుతం ఈ బ్యూటీ తండేల్ అనే లో నటిస్తుంది. ఈ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది.

## బాలీవుడ్ ఖిలాడీ మరోసారి ఫెయిల్..



బాలీవుడ్ ఖిలాడీ అక్షయ్ కుమార్ మరోసారి ఫెయిల్ అయ్యారు. సౌత్‌లో సూపర్ హిట్ అయిన కంటెంట్‌తో చేసిన మూవీ కూడా డిజాస్టర్ కావటంతో.. అక్కీ మార్కెట్ స్టామినా మీదే అనుమానాల మొదలయ్యాయి.ఓ డెబ్యూ హీరోకు రేంజ్‌లో కూడా అక్షయ్ పెర్ఫామ్ చేయలేకపోవటం.. దారుణం అంటున్నారు విశ్లేషకులు. బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ సాలిడ్ హిట్ కొట్టి చాలా కాలం అవుతుంది.బాలీవుడ్ ఖిలాడీ అక్షయ్ కుమార్ మరోసారి ఫెయిల్ అయ్యారు. సౌత్‌లో సూపర్ హిట్ అయిన కంటెంట్‌తో చేసిన మూవీ కూడా డిజాస్టర్ కావటంతో.. అక్కీ మార్కెట్ స్టామినా మీదే అనుమానాల మొదలయ్యాయి.ఓ డెబ్యూ హీరోకు రేంజ్‌లో కూడా అక్షయ్ పెర్ఫామ్ చేయలేకపోవటం.. దారుణం అంటున్నారు విశ్లేషకులు. బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ సాలిడ్ హిట్ కొట్టి చాలా కాలం అవుతుంది.కొద్ది రోజులుగా అక్షయ్ చేసిన లేవి ఆడియన్స్‌ను మెప్పించలేకపోతున్నాయి. కొన్ని లకు పాజిటివ్ టాక్ వచ్చినా.. వసూళ్లు పరంగా మాత్రం నిరాశపరుస్తున్నాయి.తాజాగా సర్ఫిరా విషయంలోనూ పరిస్థితి అలాగే ఉంది. సౌత్‌లో సూపర్ హిట్ అయిన ఆకాశం నీ హద్దురా ను హిందీలో రీమేక్ చేశారు అక్షయ్. సౌత్ వర్షన్‌ను డైరెక్టర్ చేసిన సుధా కొంగర హిందీ కు కూడా దర్శకత్వం వహించారు.సౌత్ లో హీరోగా నటించిన సూర్య, ఎంతో ఇష్టపడి హిందీ రీమేక్ స్వయంగా నిర్మించారు. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన సర్ఫిరాకు పాజిటివ్ టాక్ వినిపిస్తోంది. రివ్యూవర్‌లు అద్భుతం అంటూ పొగుడుతున్నారు.అయినా కలెక్షన్లు మాత్రం పెద్దగా రావటం లేదు. ఒక్కో కు తన రికార్డ్‌ను తానే బ్రేక్ చేసుకుంటూ లీస్ట్ కలెక్షన్ల దిశగా పోతున్నారు ఖిలాడీ హీరో.

## స్పిరిట్ ఆలస్యం.. సెట్స్‌పైకి ప్రభాస్ ఫౌజీ?



టాలీవుడ్‌లో ప్రస్తుతం బిజీగా ఉన్న హీరో అంటే పాన్ ఇండియా స్టార్ అని చెప్పక తప్పదు. ఏడాదికి రెండు సినిమాలను విడుదల చేస్తున్నాడు ఈ స్టార్ హీరో. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో సలార్ 2తో పాటు కల్కి పార్ట్, రాజా సాబ్, స్పిరిట్ చిత్రాలు ఉన్నాయి. ఈ సినిమాలు షూటింగ్ కంప్లీట్ చేయడానికి కనీసం ఇంకో సంవత్సరం అయిన పడుతుంది. అయితే ఈ సినిమాలతో పాటు ప్రభాస్ మరో టాలీవుడ్ దర్శకుడికి ఒకే చెప్పిన విషయం తెలిసిందే, పడి పడి లేచే మనసు, సీతారామం, అందాల రాక్షసి చిత్రాల ఫేమ్ హను రాఘవపూడితో 'ఫౌజీ' అనే మూవీ ఒకే చేశాడు ప్రభాస్. ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉండగా.. ఈ సినిమా అక్టోబర్ చివరి వారంలో లేదా, నవంబర్‌లో షూటింగ్ మొదలు పెట్టనున్నట్లు తెలుస్తుంది. యానిమల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రభాస్ కాంబోలో వస్తున్న చిత్రం 'స్పిరిట్'. ఈ సినిమాను మొదట 2024 చివరిలో షూటింగ్ ప్రారభించనున్నట్లు చిత్ర దర్శకుడు ప్రకటించాడు. అయితే 'స్పిరిట్' ప్రీ ప్రొడక్షన్ పనులకు మరింత సమయం పడుతుందని తెలుస్తుంది. దీంతో ఈ ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుండడంతో ఆ స్థానంలో 'ఫౌజీ' సెట్స్‌పైకి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ నిర్మించనున్న ఈ సినిమాకు 'ఫౌజీ' అనే టైటిల్ అనుకుంటునట్టు తెలుస్తున్నది. ఫౌజీ అంటే సైనికుడు అని అర్థం. ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారట. అందుకే ఈ టైటిల్ బావుంటుందని బృందం భావిస్తున్నది. స్వాతంత్ర్యానికి పూర్వం జరిగే కథతో దర్శకుడు అను రాఘవపూడి ఈ సినిమాను తెరకెక్కించనున్నారట. బ్రిటీష్‌వారి సైనికుడిగా ఇందులో ప్రభాస్ కనిపించనున్నారట. ఇందులో కథానాయికగా మృణాళ్‌ఠాకూర్ ఖరారైనట్టు వార్తలు వస్తున్నాయి. విశాల్ చంద్రశేఖర్ ఈ సినిమాకు బాణీలు సమకూరుస్తున్నారు.

## రామ్ చరణ్‌కు అరుదైన గౌరవం..

### ఆస్ట్రేలియా ఫిలిం ఫెస్టివల్ నుంచి పిలుపు



మెగాస్టార్ చిరంజీవి వారసుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాడు రామ్ చరణ్.. తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకోవడం నుంచి తండ్రికి మించిన తనయుడు అనిపించుకుంటున్నాడు. ఆర్ఆర్ఆర్ సినిమాతో టాలీవుడ్ నుంచి హాలీవుడ్ స్థాయి వరకు ఇమేజ్ ని పెంచుకుంటూ వెళ్లిన రామ్ చరణ్.. ప్రేక్షకుల చేత గ్లోబల్ స్టార్ అనిపించుకుంటున్నారు. ఇప్పుడు రామ్ చరణ్ కు మరో అరుదైన గుర్తింపు లభించింది. ఇప్పటికే తమిళనాడు యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్న రామ్ చరణ్ మరో అరుదైన ఘనతను అందుకున్నాడు. ఆస్ట్రేలియాలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్బోర్న్ వేడుకకు ముఖ్య అతిథిగా చరణ్ వెల్లనున్నాడు. ఈ విషయన్ని ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్బోర్న్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఈ సంస్థ ఏర్పడి 15 సంవత్సరాలు కంప్లీట్ చేసుకుంటుంది. ఈ సందర్భంగా ఆగస్టు 15 నుంచి 25 వరకు వేడుకలు జరుపుకుంటుడగా.. ఈ ఈవెంట్‌కు రామ్ చరణ్‌ను ఆహ్వానించింది.